అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు ముందే వచ్చాయి. మకర సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని పలు విద్యాసంస్థల్లో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రంగవల్లులు, ముత్యాల ముగ్గులు, బోగిమంటలు, గంగిరెద్దులు, కోలాటం, డాన్సులు, ఇతర సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. సంప్రదాయ వస్త్రాలను ధరించి పాఠశాలలకు హాజరైన బాలబాలికలు ఆకట్టుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు



శార్వాణి విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు



లావేరు మండలం బయ్యన్నపేట ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

క్రాంతి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు



వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని సింగుపురంలో క్రాంతి విద్యానికేతన్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. హరిదాసులు, గంగిరెద్దులు, కోయిదొర, సోదమ్మ వేషాలతో విద్యార్థులు అలరించారు. సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గుండ అమ్మడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ లావేరు మండల పార్టీ అధ్యక్షుడిగా రాజినాయుడు



దన్నాన రాజినాయుడును సత్కరిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ లావేరు మండల పార్టీ అధ్యక్షుడిగా దన్నాన రాజినాయుడు పేరును ప్రతిపాదించినట్లు ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు రణస్థలంలోని పార్టీ కార్యాలయంలో లావేరు ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

గార: మండలంలోని తూలుగు సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్ ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గార, బూరవిల్లి, కొర్లాం, తూలుగు, నిజామాబాద్, సతివాడ, మొగదాలపాడుకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ధర్మవరంలో కబడ్డీ పోటీలు

ఎచ్చెర్ల : స్వామి వివేకానందుడి 162వ జయంతి సందర్భంగా ధర్మవరంలో ఈ నెల 11, 12వ తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు మేముసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు టీకే ఆచారి తెలిపారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.8వేలు, రూ.5వేలు, రూ.3వేలు చొప్పున నగదు బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9182254531, 8143299133 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వాహనచోదకులకు తప్పిన పాట్లు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పాలకొండ రోడ్డులో చెట్ల తొలగింపుతో ఇబ్బందులు పడిన వాహనచోదకులకు గురువారం ఉపశమనం లభించింది. పండుగ పూట ఇవేం పనులు పేరిట సాక్షిలో గురువారం కథనం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తెల్లవారేసరికి పనులు ప్రారంభించి షాపులు తెరిచే సమయానికి చెట్లు, వ్యర్థాలు తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేశారు. మరోవైపు, డివైడర్ల మధ్య ఐరన్ తీసుకెళ్లారని తెలియడంతో స్క్రాప్ షాపుల్లో తనిఖీలు చేపట్టి తిరిగి తీసుకొచ్చినట్లు కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్ తెలిపారు.

విధి నిర్వహణలో ఆశ కార్యకర్త మృతి



చంద్రకళ

జి.సిగడాం: మండలంలోని నిద్దాం గ్రామంలో ఆశ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న కెంబూరి చంద్రకళ(50) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. ఉదయం 9 గంటల సమయంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి మందులు సరఫరా చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు సపర్యలు చేసేటప్పటికే మృతిచెందారు. ఈమె 20 ఏళ్లుగా ఆశ కార్యకర్తగా సేవలు అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యులు బుడుమూరు యశ్వంత్, పేకల సుమబిందు, ఏఎన్ఎంలు, తోటి ఆశ కార్యకర్తలు సంతాపం తెలిపారు. చంద్రకళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సంక్రాంతి సెలవులు అమలు చేయాల్సిందే

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ ...

తిరుపతి తొక్కిసలాట కూటమి వైఫల్యమే



మాట్లాడుతున్న పిన్నింటి సాయికుమార్

రణస్థలం: తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడం బాధాకరమని, ఇందుకు కూటమి ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైఎస్సార్ సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకుడు పిన్నింటి సాయికుమార్ అన్నారు. బుధవారం రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డూ నాణ్యతపై గగ్గోలు పెట్టి ఆరు రోజులు దీక్ష చేసిన ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాన్ ఇప్పుడు ప్రయాగరాజ్‌లో మునిగి పాప ప్రక్షాళన చేసుకుంటారో లేకపోతే నైతిక బాధ్యతగా కూటమి నుంచి బయటకు వెళ్తారో నిర్ణయించుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, నాయకులు చిన రామినాయుడు, మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మునాయుడు, బోనెల చంద్రశేఖర్, మింది శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరుమల ఘటనకు చంద్రబాబుదే బాధ్యత



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందడం చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే జరిగిందని వైఎస్సార్‌సీపీ తూర్పుకాపు కుల రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీఐపీలు, వీవీఐపీలు భక్తులపై ఉన్న శ్రద్ధ సామాన్య భక్తులపై లేదన్నారు. తిరుపతి ఘటన ప్రభుత్వ హత్యగా పరిగణించాలని డిమాండ్ చేశారు.

సామాన్య భక్తులపై శ్రద్ధ ఏదీ?

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తిరుమలలో కరెంట్ స్తంభాలను సైతం సిలువ గుర్తు అని ప్రచారం చేసిన పాపం బి.ఆర్.నాయుడుదని, అటువంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా ఉండడం వెంకన్నస్వామికి ఇష్టం లేదని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ టి.కామేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఛైర్మన్ పదవి వచ్చాక పక్క రాష్ట్రాల్లో ప్రముఖుల ఇళ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంలో ఉన్న శ్రద్ధ తిరుపతికి వచ్చే భక్తులపై లేదన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి



మొండేటివీధి వేంకటేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం

శ్రీకాకుళం కల్చరల్/ఎచ్చెర్ల క్యాంపస్: వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీకాకుళం నగరంలోని మొండేటి వీధి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్తర ముఖంగా భక్తులు దర్శించుకునే విధంగా ద్వారాన్ని ఏర్పాటు చేసినట్లు అర్చకులు శ్రీనివాసరావు తెలిపారు. ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటలోని రంగనాథస్వామి ఆలయం, ఎచ్చెర్ల వెంకటేశ్వర స్వామి ఆలయం, పోలీస్ క్వార్టర్స్ కోదండ రామాలయం, ఎస్ఎంపురం విష్ణు ఆలయాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి




ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

శ్రీకాకుళం అర్బన్: పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి, పార్లమెంట్ సభ్యుడు మాణిక్యం ఠాగూర్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పర్యటన విచ్చేసిన ఆయన గార మండలం అంబటివానిపేటలో జై బాపూజీ.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహానికి షేక్ మస్తాన్‌వలి, గిడుగు రుద్రరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు, మమతా నాగిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావు, జిల్లా ఇన్‌చార్జ్ గాదం వెంకటరమణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'వంశధార'కు రూ.1500 కోట్లు కేటాయించాలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వంశధార ప్రాజెక్ట్ ఆధునికీకరణకు రూ.1500 కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యుడు కె.మోహనరావు డిమాండ్ చేశారు. గురువారం శ్రీకాకుళం నగరంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రాజెక్టు శిథిలమైతే జిల్లాలో వ్యవసాయ రంగం కుప్పకూలిపోతుందన్నారు. ప్రాజెక్ట్ ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వంశధార నది ఎడమ కాలువ ద్వారా లక్షా యాభై వేల ఎకరాలు, కుడి కాలువ ద్వారా 80 వేల ఎకరాలు, హై లెవెల్ కెనాల్ ద్వారా 5 వేల ఎకరాలు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 20 వేల ఎకరాలకు నీరందిస్తున్న ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వంశధార ప్రాజెక్టు ఆధునీకరణ చేసి రెండు పంటలకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అర్జీలపై నిర్లక్ష్యమెందుకు?



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, సర్వే విభాగాల్లో రైతులు పెట్టుకున్న అర్జీల పరిష్కారం ఆలస్యం అవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని, ఈ తీరు మారాలని అన్నారు. అధికారుల తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అలసత్వానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా సిబ్బంది పెద్దగా హాజరు కాకపోవడంతో కలెక్టర్ సమావేశం ప్రారంభించకుండానే వెళ్లిపోయి, తిరిగి రెండు గంటలకు ప్రారంభించారు. అయితే రోజంతా జరగాల్సిన ఈ సమావేశంలో 24 రెవెన్యూ, సర్వే అంశాలపై సమీక్ష జరగాల్సి ఉండగా సిబ్బంది హాజరుకాకపోవడంతో కేవలం 8 అంశాలపై మాత్రమే సమీక్షించారు. కొంత మంది రెవెన్యూ అధికారులు పూర్తి సమాచారంతో రాకపోవడంతో కలెక్టర్ వారిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక దశలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందరినీ సస్పెండ్ చేయాలని, అప్పుడే మార్పు వస్తుందని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు రశీదులు ఇవ్వాలని, అర్జీలను ఆన్‌లైన్ చేయాలని, అర్జీదారుల ఫోన్ నంబర్లను సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, అర్జీదారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారం గురించి తెలుసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎం.అప్పారావు, బి.పద్మావతి, లావణ్య, ఆయా మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటరు హాజరయ్యారు.

పేద కళింగ వైశ్యులకు వస్త్రాల పంపిణీ



వస్త్రాలు పంపిణీ చేస్తున్న కళింగ వైశ్య సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని కళింగకోమటి సంఘం జిల్లా అధ్యక్షుడు తంగుడు జోగారావు అన్నారు. సంఘం నగర అధ్యక్షుడు ఊన్న నాగరాజు, జీఎస్వీ అధినేత ఊన్న మురళిల సహకారంతో గురువారం కళింగవైశ్య కల్యాణ మండపంలో పేద వైశ్యులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తంగుడు నాగేశ్వరరావు, కార్యదర్శి వైశ్యరాజు మోహనరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరాడ రమేష్, జామి భీమశంకర్, అంధవరపు రఘు,నవతా బాబ్జి, బరాటం శ్రీనివాసరావు, గుడ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో శ్రీకాకుళం

- నగరానికి కార్పొరేట్ కళ
- విద్య, వైద్యం, వాణిజ్య రంగాల్లో అభివృద్ధి
- అన్ని రంగాల్లో దూసుకుపోతున్న వైనం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: శ్రీకాకుళం నగర మార్కెట్ విస్తరించింది. రాజకీయంగా, చారిత్రంగా ఏరకంగానైతే ప్రాచుర్యం పొందిందో మిగతా రంగాల్లో కూడా అదే స్థాయిలో ముందుకు సాగుతోంది. వాణిజ్య రంగం దినదినాభివృద్ధి చెందుతోంది. వైద్యపరంగా మెడికల్ హబ్‌గా తయారైంది. విద్య పరంగా ఉన్నత స్థాయిలో నిలిచింది. ఆటోమొబైల్స్‌లోనూ తక్కువ కాదని దూసుకుపోతోంది. ఒకప్పుడు హోల్‌సేల్‌గా కొనుగోలు చేయాలన్నా.. నాణ్యమైన వస్తువులు కావాలన్నా పొరుగునున్న విజయనగరమో.. విశాఖపట్నమో వెళ్లాల్సి వచ్చేది. కానీ, గత ఐదేళ్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయి. కార్పొరేట్ వాణిజ్య సంస్థలు ఇక్కడ తమ బ్రాంచ్‌ల్ని ఏర్పాటు చేశాయి. వస్త్ర దుకాణాల దగ్గరి నుంచి జ్యూయలరీ వరకు శ్రీకాకుళమే పెద్ద మార్కెట్‌గా ఇప్పుడు తయారైంది. ట్రెండ్‌కు తగ్గట్టుగా అవసరమైనవన్నీ ఇక్కడే దొరుకుతున్నాయి.

కార్పొరేట్ కళ..

నగరంలోని పాలకొండ రోడ్డు, జీటీ రోడ్డు, సూర్యమహల్ నుంచి పెదపాడు వరకు షాపింగ్ మాల్స్, కార్పొరేట్ దుకాణాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. హోటల్ రంగమైతే చెప్పక్కర్లేదు. ఇక్కడ దొరికిన రుచులు మరెక్కడా లేని విధంగా ప్రత్యేక డిష్‌లు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక, టెక్నాలజీతో కూడిన వాహనాలు ఇప్పుడిక్కడ దొరుకుతున్నాయి. విద్యా పరంగా సిక్కోలు కీర్తి పతాకం ఉవ్వెత్తున ఎగురుతోంది. పరీక్ష ఏదైనా మన పిల్లలు టాప్ ర్యాంకులు సాధిస్తున్నారు. సివిల్స్ నుంచి ఎంసెట్ వరకు, ఐఐటీ/ నీట్ నుంచి పాలిసెట్ వరకు అన్ని రకాల పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఐఐటీ, నీట్‌లో సీట్లు పొందుతున్న జిల్లాగా ప్రత్యేక గుర్తింపు పొందింది. దీనికి అంతటికీ విద్యపై ఈ ప్రాంతంకు మక్కువ ఒక కారణమైతే, అందుకు పునాది వేసే విద్యా సంస్థలు ఇక్కడ ఉండటమే కారణం.

రాష్ట్రంలో ఎక్కడికైనా చదువుకోవడానికి వెళ్లితే...శ్రీకాకుళం నుంచి వచ్చారని చెబితే చాలు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఒకప్పుడు దీర్ఘకాలిక అనారోగ్య సమస్య వస్తే విశాఖపట్నం, హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేది. అక్కడికి వెళ్లి చేసుకునే వైద్యం ఇక్కడే అందుబాటులోకి వచ్చింది. నగరంలోని డే అండ్ నైట్, రైతుబజారు రోడ్ ఆస్పత్రులకే కేరాఫ్ అడ్రస్‌గా మారింది.

సాధారణ జబ్బు నుంచి కేన్సర్ వరకు ఇక్కడే వైద్యం దొరుకుతోంది. పక్కనున్న ఒడిశా జిల్లాలతో పాటు పొరుగునున్న విజయనగరం జిల్లాలో కూడా లేని స్పెషలిస్టులు ఇక్కడున్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయి. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు ఇక్కడ ఏర్పాటు అయ్యాయి. చెప్పాలంటే శ్రీకాకుళం నగరం మెడికల్ హబ్‌గా తయారైంది.



శ్రీకాకుళం నగరం

నాణ్యతకు చిరునామాగా..

నమ్మకమైన ధరకు, నాణ్యత గల సరుకులను అందించడంలో సృష్టి డిపార్ట్‌మెంటల్ స్టోర్ వినియోగదారులకు నమ్మకంగా నిలిచిందని సృష్టి హైపర్ స్టోర్స్ అధినేత సతీష్ తెలిపారు.

- క్వాలిటీకి పెద్దపీట వేసి మంచి రుచి గల ఫుడ్ అందించడమే తమ హోటల్ ప్రత్యేకత అని ఖారవెలా హోటల్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇండియన్/ చైనీస్, పిజ్జా, బర్గర్స్, మండీ తమ హోటల్‌లో ప్రసిద్ధి అని తెలిపారు.
- గత 30 ఏళ్లుగా జిల్లాలో ఏకైక రేమండ్స్ షోరూమ్ తమదేనని, కస్టమర్ల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్నామని రేమండ్స్ షోరూమ్ అధినేత అంధవరపు శ్రీనివాసరావు తెలిపారు. శ్రీకాకుళంలో నాణ్యత గల వస్త్రాలకు ప్రసిద్ధి మానస బోంబే డైయింగ్ అని యజమానులు బరాటం రమేష్, శ్రీనివాస్ తెలిపారు.
- మన్నిక గల స్వర్ణాభరణాలకు చిరునామా తమదని ఎస్ఎస్ జ్యూయలర్స్ అధినేత కిల్లంశెట్టి సత్యనారాయణ, శ్రీను, సురేష్ తెలిపారు.

గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిభ

సోలార్ విద్యుత్ సేవలు..

ప్రతి ఇంటికి రూ.78 వేల సబ్సిడీతో సోలార్ ద్వారా ఉచిత విద్యుత్ అందించేందుకు పీఎం సూర్య ఘర్ యోజన ప్రారంభమైంది. రోజుకి 12యూనిట్లు ఉచితంగా లబ్ధిదారులు వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.90చొప్పున గ్రిడ్‌కు విక్రయించుకోవచ్చునని ఆర్‌కే సోలార్ టెక్ సెల్యూషన్ అధినేత పప్పల రమేష్ తెలిపారు. సోలార్ పేనల్స్ అమర్చడంలో, సర్వీసు ఇవ్వడంలో తమ సంస్థ మంచి పేరు సంపాదించుకుందన్నారు. ఇదే జిల్లాలో విరాట్ మోడీ సోలార్ సిటీ సంస్థ కూడా సోలార్ ఉచిత విద్యుత్ సర్వీసు సేవలు అందిస్తూ మంచి పేరు పొందింది.

శీతాకాలంలో జాగ్రత్తలు అవసరం

శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండటం వల్ల చిన్న పిల్లల్లో దగ్గు, ఆయాసం ఎక్కువగా వస్తున్నాయి. అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. యువతకు గుండె సమస్యలు వస్తున్నాయి. వీటిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యాయామంతో పాటు సరైన ఆహారపు అలవాట్లు అలవర్చుకుని, ఒత్తిడికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

-డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌కుమార్, సన్‌రైజ్ ఆస్పత్రి అధినేత

జయలక్ష్మీ సుజుకీలో సంక్రాంతి ఆఫర్లు

సంక్రాంతి సందర్భంగా ప్రతి స్కూటర్ కొనుగోలుపై రూ.3వేల క్యాష్‌బ్యాక్‌తో పాటు ఉచితంగా హెల్మెట్ అందిస్తున్నామని, జిక్సర్ బైక్‌పై 10సంవత్సరాల ఇంజిన్ వారంటీతో పాటు రూ.20 వేల డిస్కౌంట్ ఇస్తున్నట్టు జయలక్ష్మీ సుజుకీ ఆటోమొబైల్స్ సంస్థ అధినేత అంధవరపు లక్ష్మణరావు తెలిపారు. సీ బుక్ తీసుకుని ఓల్డ్ బైక్ ఎక్స్ఛేంజ్ చేస్తే రూ.10వేల డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు.

సాయి స్వర్ణ పేలస్‌లో బహుమతులు

సంక్రాంతి సందర్భంగా సాయి స్వర్ణ పేలస్, సాయిబాబా పేలస్‌లో జ్యూయలరీ ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఈ నెల 26న లక్కీ డ్రా తీసి, అద్భుతమైన బహుమతులు ఇవ్వనున్నట్టు ఆ సంస్థల అధినేత నానాజీ బ్రదర్స్ చెప్పారు. వెండి రెగ్యులర్ ఆభరణాలను కిలో కొనుగోలు చేస్తే రూ.6వేల తగ్గింపు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశం జనవరి 20 వరకే వర్తిసుందన్నారు.

బొల్లినేని మెడిస్కిల్స్‌తో యువతకు భవిష్యత్

పారా మెడికల్ డిప్లమో కోర్సుల్లో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ బొల్లినేని మెడీస్కిల్స్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి భవిష్యత్ కల్పించిందని సంస్థ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఇక్కడున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఎస్సీ పారామెడికల్, నర్సింగ్ 2024-25 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. జీడీఏ, హెల్త్‌కేర్ బిల్లింగ్ కోర్సులు హైదరాబాద్, విశాఖపట్నంలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్కిల్ డెవలపింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫుడ్ అండ్ బేవరేజెస్ అసోసియేషన్, ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటింగ్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు.

ఉత్తమ విద్యకు చిరునామా కె.నారాయణ..

కాశీబుగ్గ: విద్యకు కొత్త అర్థాన్ని ఇస్తూ విద్యార్థుల జీవితాలకు కొత్త దిశను ఇచ్చే ప్రయాణంలో మందస మండలం కుంటికోట గ్రామంలో ఉన్న కె.నారాయణ హైస్కూల్ మార్గదర్శకంగా నిలుస్తోంది. 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తోంది. అత్యుత్తమ హాస్టల్ వసతి కలిగి, నాణ్యమైన విద్యనందిస్తోంది. పోటీప్రపంచానికి దీటుగా పూర్తిస్థాయి కోడింగ్ క్లాసెస్, కరికులమ్ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తూ విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపుతోంది. పాఠశాల కేవలం చదువు నేర్పే స్థలం మాత్రమే కాదని.. భవిష్యత్ నాయకులను, విజేతలను తీర్చిదిద్దే పునాదిలాంటి సంస్థ తమదని నిర్వాహకులు చెబుతున్నారు. మీ బిడ్డల సురక్షిత భవిష్యత్తుకు తొలి అడుగుగా తమ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నారు.

జీవనశైలిలో మార్పుల వల్లే క్యాన్సర్



మహారాణిపేట: జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు ఉంటున్నారు. వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవన శైలిమార్పుల ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణ అందుతోంది. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు. - డాక్టర్ బిల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

క్యాన్సర్ నివారణ సాధ్యమే..



MD (Vellore) DNB (RT) ... ECMO (Med. Onc) ... PDCR, OCTT, MBA ... Director: OMEGA Hospitals

ADVT